# ఐక్యపోరాట పతాక బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

## 17వ ఆవిర్భావ దినోత్సవం మార్చి 22, 2018

కార్మిక వర్గ సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తున్న నాయకత్వం ఆధ్వర్యం లో విశాఖపట్నం లో 2001 మార్చి 21, 22 తేదీలలో జరిగిన అఖిల భారత మహాసభలో బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఏర్పడింది. ఏర్పడినప్పటినుండి స్వతంత్రముగా, సమైక్యముగా అనేక పోరాటాలు చేసింది. సి డి ఏ స్కేల్సునుండి ఐ డి ఏ స్కేల్సు కు 1.10.2000 నుండి అమలు చేయుటకు జరిగిన చర్చలలో కీలక పాత్ర వహించి మంచి ప్రయోజనాన్ని సాధించింది. ఈ సందర్భముగా లాభం వస్తే ఎక్కువ, నష్టం వస్తే తక్కువ ఇచ్చే విధముగా వేతనాలుండాలనే తప్పుడు సిద్ధాంతాన్ని త్రిప్పికొట్టి ఈ ఘన విజయాన్ని సాధించింది. సి డి ఏ పే స్కేల్సుపై పెన్షన్ తీసుకుందామనే దిగజారుడు విధానాన్ని తిప్పి కొట్టి ఐ డి ఏ పే స్కేల్సు పై పెన్షన్ రివిజన్ జరిగెల ఐక్య పోరాటం చేయటం లో కీలక పాత్ర వహించింది. ఇతర యూనియన్లు కలిసి రానప్పటికి 1.1.2007 నుండి మంచి వేతన సవరణను పోరాటాలు, చర్చల ద్వారా సాధించింది. అనేక డిమాండ్స్ ను సాధించి చరిత్ర సృష్టించింది. మొదటి వెరిఫికేషన్లో గెలవకపోయినా ఆతరువాత జరిగిన 6 వెరిఫికేషన్లలోనూ గెలిచి చరిత్ర సృష్టించింది. బిఎస్ఎన్ఎల్ ను కాపాడేందుకు స్వతంత్రముగా, సమైక్యముగా అనేక పోరాటాలు చేసింది. ప్రయివేటీకరణ, డిజిన్వెస్ట్మెంటు, కేబుల్ అన్బండ్లింగ్, విఆర్ఎస్, తదితర కార్మిక వ్యతిరేక సిఫార్సులను తిప్పి కొట్టటం లో కీలక పాత్ర వహించింది.

నష్టాల పేరుతో 1.1.2017 నుండి జరగాల్సిన వేతన సవరణను నిరాకరించిన ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా జరగాల్సిన ఐక్య పోరాటాన్ని జరగకుండ చేసిన ప్రయత్నాలను చిత్తు చేసి, చివరికి ఐక్యపోరాటం ద్వారా వేతన సవరణ ప్రతిపాదనను కేబినెట్ ఆమోదానికి పంపిస్తామని మంత్రి నుండి హామీని సాధించటం లో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కీలక పాత్ర వహించింది. ఇంతేగాక కొన్ని ఇబ్బందులున్నప్పటికి ఐక్య పోరాటం సాధ్యమయ్యేందుకు ఏకైక గుర్తింపు యూనియన్ గా తనకున్న గుర్తింపును వదులుకుని సెకండ్ యూనియన్ గుర్తింపుకు కూడా అవకాశమిచ్చేందుకు అంగీకరించింది. ప్రధాన గుర్తింపు యూనియన్ గా ఐక్యతని మరింత బలపరచేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నది. రహస్య ఓటింగు ద్వారా కాకుండా చెక్ ఆఫ్ పద్ధతిలో డిక్లరేషన్ల ఆధారముగా గుర్తింపునిచ్చే విధముగా రూల్సును మారుద్దామని ఇటీవలే మేనేజిమెంటు చేసిన ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించింది. రహస్య ఓటింగు ప్రాతిపదికగా గుర్తింపునిచ్చే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేసింది. బి ఎస్ ఎన్ ఎల్ నుండి టవర్సును విడగొట్టి సబ్సిడీయరి టవర్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వము చేసిన నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకించింది. ఇందుకు వ్యతిరేకముగా ఐక్య పోరాటాలు నిర్వహించటం లో

కీలక పాత్ర వహించింది. టవర్ కంపెనీకి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను నియమించి ముందుకెళుతున్న ప్రభుత్వ విధానాన్ని ఓడించేందుకు న్యాయపోరాటానికి(కోర్టులో కేసు వేయటం) గల అవకాశాలను పరిశీలిస్తున్నది. బిఎస్ఎన్ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ అవశ్యకతను ముందుగా గుర్తించి డిమాండ్ చేసిన యూనియన్ బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్. ఇందుకోసం అనేక ఐక్యపోరాటాలు జరిగేందుకు కృషి చేసింది. చివరికి 4 జి స్పెక్ట్రమ్ ను బిఎస్ఎన్ఎల్ కు ఇచ్చే విషయం సానుకూలముగా పరిశీలిస్తున్నామని ఇటీవలే కమ్యూనికేషన్సు మంత్రి పార్లమెంటులో ప్రకటించారు. మహిళా ఉద్యోగుల సౌకర్యాలను పెంచేందుకు, యూనియన్ లో మహిళా సభ్యుల పాత్ర పెంచేందుకు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రయత్నిస్తున్నది. చైల్డ్ కేర్ లీవు సాధించింది. బి ఎస్ ఎన్ ఎల్ లో రిక్రూట్ అయిన వారి సమస్యల పరిష్కారానికి బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నిరంతరం పని చేస్తున్నది. ఇంతేగాక యూనియన్ కు అనుబంధముగా ఒక మహిళా సబ్ కమిటీని అఖిల భారత స్థాయిలో ఏర్పాటు చేసింది. సర్కిల్ మరియు యు జిల్లా స్థాయిలలో కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎస్ సి/ఎస్ టి ఉద్యోగులకు రాజ్యాంగం మరియు ప్రభుత్వ ఆర్డర్ల ప్రకారం అమలు చేయాల్సిన హక్కులను అమలు చేయించేందుకు బిఎస్ఎన్ఎల్ ఈయు పోరాడుతున్నది. ప్రోమోషన్ పరీక్షలలోఎస్ సి/ఎస్ టి ఉద్యోగులకు కావాలిఫయింగ్ మార్కులు బాగా తగ్గించి ఎస్ సి అభ్యర్థులకు 20 శాతం మరియు ఎస్ టి అభ్యర్థులకు 15 శాతం మాత్రమే వుండే విధముగా ఆర్డర్సు సాధించింది.

పెన్షనర్సును వారి సమస్యలపై ఉద్యమించేందుకు ఏఐబిడిపిఏ (ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ , డిఓటి పెన్షనర్స్ అసోసియేషన్) ని ఏర్పాటు చేసింది. క్యాజువల్, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించేందుకు బి ఎస్ ఎన్ ఎల్ కాంట్రాక్ట్ & క్యాజువల్ వర్కర్స్ ఫెడరేషన్ ను ఏర్పాటు చేసింది.

సరళకరణ-ప్రయివేటీకరణ -ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకముగా భారత కార్మిక వర్గం నిర్వహించిన అన్ని సార్వత్రిక సమ్మెలలోనూ పాల్గొని కార్మిక వర్గ ఐక్యతను పటిష్టం చేసేందుకు కృషి చేసిన యూనియన్ బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్. ఈ పోరాటాల వలననే ప్రభుత్వరంగాన్ని, కార్మిక హక్కులను చాలా వరకు కాపాడుకోగలిగాము.

ఇప్పుడు మన దేశం చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో వున్నది. బి జె పి పాలన లో ప్రభుత్వ రంగాన్ని త్వరగా అమ్మేందుకు, కార్మిక హక్కులు రద్దు చేసేందుకు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపులు తగ్గించేందుకు, విదేశీ పెట్టుబడులను కీలక రంగాలలో స్వేచ్ఛగా అనుమతించి మన ఆర్థిక సార్వభౌమత్వానికి ముప్పు తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవంక మతం పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను విభజించేందుకు, హింసాకాండను ప్రేరేపించేందుకు మతోన్మాదులకు స్వేచ్ఛనిస్తున్నది. ప్రజలలో శాస్త్రీయ స్ఫూర్తిని పెంచాలని భారత రాజ్యాంగం ఇచ్చిన ఆదేశిక సూత్రాన్ని

కావాలసే ఉల్లంఘించించి, మూఢనమ్మకాలను మరింత పెంచే విధముగా పాలక వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఏ ఆహారం తినాలి, ఏ దుస్తులు ధరించాలి, ఏ పుస్తకం చదవాలి, రచనలు మరియు సినిమాలు ఏ విధముగా వుండాలి,సభలలో ఏమి మాట్లాడాలి, ఎవరిని పెళ్లి చేసుకోవాలి, ఇటువంటి వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలన్నింటిని మతోన్మాద శక్తులు నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతున్నది. కాబట్టి ఈ పరిస్థితి లో ఆర్థిక పోరాటాలతో పాటు భారత దేశ సార్వ భౌమత్వాన్ని, ప్రభుత్వ రంగాన్ని, కార్మిక హక్కులను కాపాడేందుకు జరిగే సార్వత్రిక పోరాటలలో పాల్గొనటం తో పాటు రైతులు వ్యవసాయ కార్మికులు తదితరుల హక్కులను కాపాడేందుకు, ప్రజా సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని సాధించేందుకు జరిగే పోరాటాలను బలపరచేందుకు బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషి చేస్తున్నది.

సరళీకరణ-ప్రపంచీకరణ-ప్రయివేటీకరణ విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనాలకోసం ప్రజలపై మరిన్ని భారాలను మోపే శక్తులు మరియు ప్రజలను విభజించే మతోన్మాద శక్తులను ఓడించి ప్రజలకు అనుకూలముగా వుండే ఆర్థిక విధానాలు మరియు సామాజిక న్యాయాన్ని కోరుకునే శక్తులు రాజకీయ రంగం లో బలపడితేసే ప్రభుత్వ రంగాన్ని, కార్మిక హక్కులను, ప్రజా సంక్షేమాన్ని సాధించటం సాధ్యమవుతుందని బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నమ్ముతున్నది.

బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా పై లక్ష్యాలకు మనము పునరంకితమవుదాం.

బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ను మరింత బలపరచేందుకు ముందుకు రావాల్సినదిగా ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

## బి ఎస్ ఎస్ ఎల్ ఎంప్లాయీస్ యూనియస్ , ఆంధ్రప్రదేశ్ సర్కిల్